స్కెచ్ —

# "కాకారావు"

—బి. విద్యాసాగర్

అతనిని ఆ బేంకులో అంతా కాకారావు అని పిలుస్తారు. కారణం అతను బేంకులో ఆఫీసర్లకు, ముఖ్యంగా ఏజంటు, అకౌంటెంట్లకు 'కాకా' పడుతూవుంటాడు. వాళ్ళు యేపని చెప్పినా విసుక్కోకుండా, వెంటనే చేసి పెడతాడు. అంతేకాదు! కల్పించుకుని, మిగతా వాళ్ళకు సహాయంచేసి, అందరి మెప్పు సంపాదించడానికి ప్రయత్నిస్తాడు. ఏజంటు, అకౌంటెంట్ల అనుగ్రహం కోసం తాపత్రయపడుతాడు. దానితో బాంకులో మిగతా సిబ్బంది యితనిని, కాకారావు అని రహస్యంగా సంభోదిస్తూ వుంటారు తమ సంభాషణలో, కొంత మంది చనువు వున్నవాళ్ళు బహిరంగంగా అతనిని ఆపేరు పెట్టి పిలుస్తూవుంటారు అతను యేమి బాధపడడు నిజానికి అతని పేరు కా. కా. రావు (కామరాజుగడ్డ కామేశ్వరరావు), బేంకులో ఆఫీసర్లు జోకుచెప్తే, బాగున్నా బాగులేక పోయినా విరగపడి నవ్వుతాడు.

కాకారావు ఏజంటుగారి యింటికి వెళ్ళి, ఆయనకు కావలసిన వస్తువులు తెచ్చిపెడుతూవుంటాడు ఏజంటుగారి పిల్లలను హోటలుకు, సినిమాలకు తన స్వంత ఖర్చుమీద తీసుకువెళ్తూ వుంటాడు. అప్పుడప్పుడు ఏజంటుగారి కారులో అయనతోపాటు షికార్లకు, సినిమాలకు వెళ్తువుంటాడు. అతని ప్రవర్తన మిగతా గుమస్తాలకు కన్నెరగా వుంది.

ఒకరోజు అకౌంటెంట్ ఇవేళ నలుగురు శలవు పెట్టారు. ఇబ్బందిగావుంది, మీరు కనీసం యిద్దరి పని అయినా చేయాలి అంటే, కాకారావు మీరేమి భయపడకండి! ఇద్దరుకాదు. నలుగురిపని అయినా చేసి పారేస్తాను అని అభయమిచ్చాడు ఆరోజు రాత్రి పదిగంటలదాకా పని చేసి, పూర్తిచేశాడు. కాకారావుకు పనివిషయంలో చిదంబరం పోటీ! అతనుకూడా కష్టపడి పనిచేస్తాడు. అయితే అతను కాకారావు లాగా గ్రాడ్యుయేట్ కాదు, స్కూలు ఫైనలు ప్యాసయ్యాడు ఇద్దరు బాంకు పరీక్షలు ప్యాసుకాలేదు.

కాకారావు ధోరణి కనిపెట్టి చిదంబరం కూడా ఆఫీసర్లకు కాకా పట్టడం మొదలు పెట్టాడు చెప్పిన పని. చెప్పని పనిచేసి అనుగ్రహం కోసం ప్రయత్నాలు సాగించాడు. అతనుకూడా ఏజంట్ గారి పిల్లలతో స్నేహంచేసి, వాళ్ళను సినిమాలకు తీసుకువెళ్ళాడు. ఏజంటుగారికి కావలసినవి సప్లయిచేశాడు.

బేంకులో ఆఫీసర్ల సెలక్షన్ కోసం ఇంటర్వ్యూలు జరిపారు అందులో యెంతోమంది సర్వీసువున్న వాళ్ళు బేంకుపరీక్షలు ప్యాసయిన వారు వచ్చారు, కాని, సెలక్టు అయిన నలుగురిలో కాకారావు. చిదంబరం వున్నారు. వాళ్ళ క్వాలిఫికేషన్ 'కాకా' పట్టడం ఉద్యోగంలో పైకి రావడానికి కాకా పద్ధతి చాలా ఆఫీసుల్లో వుంది ఇదే చిదంబరం రహస్యం!

---


## ప్రకటన

మహారాజశ్రీ చీపురుపల్లి

డి॥ మున్సబు కోర్టులో

S. E. 192/70

O. P. 2/72

సుంకు సూర్యనారాయణ

—వాది D H.

రామోలు సత్తయ్యవగైరాలు

—ప్రతివాదులు J. D. R.

యీ నెంబరు యిస్తిహారు దాఖలా 2వ ప్రతివాది తాలూకా జాగ్రావాని గొల్లలపాలెం వురీపు గొల్లలపేట గ్రామంలోని మెట్ట య 1 19 ట్లున్నూ (0,476 సెం) పల్లం సె 35 ట్లు (1-140 సెం) భూములును పై కోర్టు వారి ఎదుట తే॥ 27—6—73 ది పగలు 10 గంటల లగాయితు సాయంత్రం 5 గంటలు వరకు వేలం కాబడును వలయువారు వచ్చి వేలంలో పాడుకొనవలయును.

తే 19-3-68 న్ని మ॥రా॥శ్రీ॥ చీపురుపల్లి ల్యాండు మార్టిగేజ్ బాంకులో 2 ప్రతివాది డిటో నెం 1555 రు పుచ్చుకున్న రు 600/లు తనఖా పైకం అసలు వడ్డీలకు లోబడి వేలం కావలయును.

తనఖాకు లోబడి వాదికిమ్మతు రు 100/-లు,

కూరేళ్ళ వల్లభరావు

అడ్వొకేటు